దశ
నిజం.. నిర్భయంగా..

02
బుధవారం
3-9-2025
WWW.
DASHANEWS
.COM



# తెలంగాణ సీఎం కాన్వాయ్ వెహికల్స్ మీద 18 చలాన్లు పెండింగ్

**దశ, హైదరాబాద్;** ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డి కాన్వాయి లోని వాహానాలపై 18 ట్రాఫిక్ ఉల్లంఘన చలాన్లు పెండింగ్ లో వున్నాయి. ఒకటే నెంబర్ ప్లేటుతో పలు వాహనాలు వున్నాయి. పలు వాహనాలు కాన్వాయ్ సెక్యూరిటీ లేకుండా తిరుగుతున్నట్లు గుర్తించారు. రాత్రిపూట సెక్యూరిటీ లేకుండా ఔటర్ రింగ్ రోడ్ మీద టీజీ 09 ఆర్ఆర్ 0009 బీఎండబ్ల్యూ కారు చక్కర్లు కొడుతున్నట్లు నమోదయ్యింది.

## ఉద్యమాల తెలంగాణలో -ఉద్యోగుల పాత్ర

ఉద్యమాల తెలంగాణలో
ఉద్యోగుల పాత్ర అమోఘం
ఎదిరించి పోరాడి ఎంతో శ్రమించి
అన్యాయలను ఎదురుకొనిరి

స్వరాష్ట్రము సాధించి
ఆత్మ గౌరవముతో బ్రతకాలని
మంచి వేతనాలను పొందాలని
కలలు కన్నారు, ఆశించారు

తెచ్చుకున్న తెలంగాణలో
కొంత న్యాయం జరిగిన
నిర్లక్ష్యపు నీడ వెంటాడుతుంది
రావలిసినవి ఇంకా ఉన్నవి

పాలకుల పథకాలు ఎన్నివున్న
ప్రజలకు మేలుచేయాలనుకున్న
పనిచేసేవారిని పక్కకుపెట్టిన
అమలుకు నోచుకోవు, ప్రజలకు
అందవు

ఉద్యోగులే కీలక పాత్రదారులు
అంచనాలు అమలుచేసేది వారె
వారి అవసరాలను తీర్చాలి
కోరికలను పరిష్కరించాలి

ఆర్థిక పరిస్థితి అంతంత
మాత్రమనుకున్న, ఉద్యోగులకు,
పెన్షనర్లకు బకాయిలను
విడుతలవారీగా చెల్లించాలి,
భరోసా కలిపించాలి.

రచన:
కడెం. ధనంజయ, చిత్తలూర్

# ప్రజల సుఖశాంతుల కోసం గణనాథునికి పూజలు



❖ మొరిశెట్టి సంతోష్ కుమార్

**దశ, మన్సూరాబాద్:** ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని మనసురాబాద్ డివిజన్లో వినాయక చవితి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా కేవీయన్ రెడ్డి నగర్, విజయ్ నగర్, వివేకానంద నగర్ ప్రాంతాల్లో ప్రతిష్టించిన గణనాథ విగ్రహాలను భారతీయ జనతా పార్టీ మనసురాబాద్ డివిజన్ సీనియర్ నాయకులు మొరిశెట్టి సంతోష్ కుమార్ ప్రత్యేకంగా సందర్శించి వినాయకునికి పూజలు నిర్వహించారు. స్థానికులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మొరిశెట్టి సంతోష్ కుమార్ మాట్లాడుతూ, గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని, సమాజంలో ఐక్యతా భావం పెరగాలని ఆకాంక్షించారు. వినాయక ఉత్సవాలు ప్రజలందరినీ ఒకే వేదికపైకి తెచ్చే పండుగ అని, అలాంటి పండుగలు సామాజిక సౌభ్రాత్రృత్వాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సురేందర్ రెడ్డి, కడారి యాదగిరి యాదవ్, ప్రమోద్ రెడ్డి, సరబు అంజిబాబు, లింగమయ్య, నరేష్ తదితరులు పాల్గొని ఉత్సవాలను మరింత వైభవంగా మలిచారు.



రంగారెడ్డి జిల్లా, పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీ తట్టిఅన్నారం జీవీఆర్ కాలనీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద పూజరి కృష్ణమూర్తి సమక్షంలో యాచారం రాములు,అనిత మంగళవారం దంపతులు పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, కిరణ్, రామనుజం, ఎస్. శశిధర్, మండవ వెకంటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. –( దశ, అబ్దుల్లాపూర్‌మెట్)



పెద్ద అంబర్పేట మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ జగ్జీవన్ రావు యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక పూజలో పాల్గొన్న హయత్ నగర్ సిఐ నాగరాజుగౌడ్, ఎస్సై వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కంచర్ల సత్యనారాయణ రెడ్డి, చెరుకూరి జగన్, సుధాకర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు -(దశ, పెద్ద అంబర్పేట)

# కాళేశ్వరం ప్రాజెక్టుపై తప్పుడు ఆరోపణలు మానుకోవాలి

❖ బడుగుల లింగయ్య యాదవ్



**దశ, మోతె :** కాళేశ్వరం ప్రాజెక్టుపై తప్పుడు ఆరోపణలు మానుకోవాలని బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో మోతె కేంద్రంలో రాస్తారోకో నిర్వహించారు. బిఆర్ఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్ మాట్లాడుతూ కెసిఆర్ నాయకత్వంలో కాళేశ్వరం ద్వారా ఈ ప్రాంతం అభివృద్ధి చెందిందని పంటలు బాగా పండాయని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును సిబిఐ కి ఇవ్వడం దుర్మార్గమైన చర్య అని అప్రజాస్వామిక ఆలోచనలను వెంటనే విరమించుకోవాలని లేని ఎడల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు వై వెంకటేశ్వర్లు, నిమ్మల శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శీలం సైదులుయాదవ్, యుగంధర్ రెడ్డి, మద్ది మధుసూదన్, పగడాల వెంకటరెడ్డి, వెంకటేష్, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్స్ కు కనీస వేతనం 20వేల రూపాయలు ఇవ్వాలి: వెంపటి గురూజీ



**దశ సూర్యాపేట ప్రతినిధి :** ఆశా వర్కర్స్ కు కనీస వేతనం 20వేల రూపాయలు ఇవ్వాలని బి ర్ టి యు సూర్యాపేట జిల్లా అధ్యక్షులు,ఆశా యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు వెంపటి గురూజీ అన్నారు.మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రం అంబేద్కర్ నగర్, గిరినగర్ అర్బన్ హాస్పిటల్ ముందు ఆశా వర్కర్స్ ఆందోళన చేశారు కనీస వేతనం 20 వేల రూపాయలు పెంచాలని ధర్నా చేసి వైద్యాధికారికి ఆశా వర్కర్లు మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశా యూనియన్ సూర్యాపేట పట్టణ అధ్యక్షురాలు జి. సక్కుబాయి, నాగలక్ష్మి, వెంకటరమణ, ఉమ, విజయలక్ష్మి, రెహానా, పర్వీన్, మరియమ్మ, బైనాబాయి, నవ్య, వసంత, కవిత, బుజ్జి నాగపూర్ణిమ, ఉమ నాగమణి, సైదమ్మ, రజిత, సునీత శైలజ, పారిజాత, భవాని తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాలలో మౌలిక సమస్యలు పరిష్కరించాలి

❖ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం

**దశ, నాగారం:** గ్రామాలలో నెలకొన్న మౌలిక సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిధిలోని డి. కొత్తపల్లిగ్రామాలలో ప్రజా సమస్యలపై సిపిఎం పార్టీ నాగారం మండల కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం పోరు బాటలో భాగంగా సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక అధికారుల పాలనలో ప్రజా సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి దేవరకొండ యాదగిరి, సిపిఎం మండల కమిటీ సభ్యులు కడెం కుమార్, గుడుపురి వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు శివ శ్రీను, నాయకులు మల్లయ్య, మంజుల, సైదులు, వెంకన్న, అంతమ్మ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రజాపాలనలో సంక్షేమ పథకాలకు పెద్ద పీట

❖ ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



**దశ, అబ్దుల్లాపూర్ మెట్ :** కాంగ్రెస్ ప్రజాపాలనలో సంక్షేమ పథకాలకు పెద్దపీట వేస్తున్నామని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్ మెట్ మండలం, అనాజ్ పూర్ గ్రామానికి చెందిన పోలెమోని సుగుణ-దర్శన్ ముదిరాజ్‌లకు ఇందిరా జల శక్తి పథకం కింద మంజూరైన "సంచార చేపల విక్రయ వాహనాన్ని" మంగళవారం ఉదయం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తెలంగాణ ప్రజా పాలనలో ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే కాకుండా... వారు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ గౌడ్, ఏళ్ల బాల్ రెడ్డి, ఏళ్ల నరేందర్ రెడ్డి, పాలెం శ్రీనివాస్ గౌడ్, మండలి నరసింహ, నార్లకొండ శ్రీశైలం, గుజ్జ రాంరెడ్డి, ఏర్కలి బాలకృష్ణ గౌడ్, పొన్నాల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ స్టేట్ చీఫ్‌కు ఘన స్వాగతం



**దశ, పెద్ద అంబర్ పేట :** బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు యన్. రామచందర్‌రావు నల్గొండ జిల్లా పర్యటనలో భాగంగా పెద్ద అంబర్‌పేట్ ఔటర్ రింగ్ రోడ్డు సంపూర్ణ హోటల్ వద్ద బీజేపీ రాష్ట్ర నాయకులు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్, రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు బోసుపల్లి ప్రతాప్, బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు బచ్చిగళ్ల రమేశ్, పరంగి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# వైజాగ్ గోకుల్ పార్క్ సెట్టింగ్ సూర్యాపేటలో...

❖ అధరహో అనిపిస్తున్న ఇందిరమ్మ కాలనీ - ఫేస్-1 వినాయకుడు.
❖ ఆరేండ్లుగా రకరకాల సెట్టింగ్ తో మండపం.
❖ తాపీ మేస్త్రి హరిబాబు పనితనాన్ని అభినందిస్తున్న భక్తులు, ప్రముఖులు



**దశ సూర్యాపేట ప్రతినిధి :** విశాఖపట్నంలోని గోకుల్ పార్క్ సెట్టింగ్ తో కృత్రిమంగా ఇందిరమ్మ కాలనీ మొదటి విడత మసీదు వద్ద ఏర్పాటు చేసిన వినాయక మండపం భక్తులను, ప్రముఖులను అదరహో అనిపిస్తుంది. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీకి చెందిన లంబోదర ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో తాపీ మేస్త్రి హరిబాబు కృత్రిమంగా ఏర్పాటు చేసిన కృష్ణుడి నందనవనంతో కూడిన గోకుల్ పార్క్ భక్తులను ఆకట్టుకుంటుంది. కాలనీకి చెందిన తాపీ మేస్త్రిగా జీవనం సాగిస్తున్న కడారి హరిబాబు గత ఆరు సంవత్సరాలుగా వినాయకుడి మండపాన్ని రకరకాల సెట్టింగ్లతో ఏర్పాటు చేస్తూ వస్తున్నాడు. అందులో భాగంగా ఈసారి 6 వ వార్షికోత్సవ సందర్భంగా గోకుల్ పార్కును ఏర్పాటు చేశాడు. గత ఆరేండ్లుగా మొదటి సంవత్సరం 60 కిలోల పేపర్ తో వినాయకుడి విగ్రహాన్ని, రెండవ సంవత్సరంలో కృష్ణుడి నందనవనం, మూడవ సంవత్సరంలో శివుడి జటాధర నుంచి నీరు పారడం, నాలుగవ సంవత్సరం ధర్మకోల్ షీట్స్ తో శివలింగం, ఐదవ సంవత్సరం ప్రత్యేక గార్డెన్ తో కృష్ణుడి నందనవనం ఏర్పాటు చేయగా ప్రస్తుతం ఆరవ సంవత్సరం వైజాగ్ గోకుల్ పార్క్ సెట్టింగ్ ను తాను స్వయంగా ఏర్పాటు చేశాడు. వినాయకుడి విగ్రహాన్ని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులు, ప్రముఖులు ఈ సెట్టింగ్ గోకుల్ పార్కును తలదన్నేలా ఉందని కితాబిస్తున్నారు. ఏది ఏమైనా తాపీ మేస్త్రి హరిబాబు పనితనాన్ని ప్రతి ఒక్కరు అభినందించి తీరాల్సిందే. సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన భక్తులు, ప్రముఖులు తమ మండపాన్ని వీక్షించి గోకుల్ పార్కును సందర్శించాల్సిందిగా తాపీ మేస్త్రి హరిబాబు విజ్ఞప్తి చేశారు. గోకుల్ పార్క్ ఏర్పాటుకు సహకరించిన కమిటీ సభ్యులు సారగండ్ల కోటేష్, రింగు హర్షవర్ధన్, రింగు సతీష్, కడారి మిథున్,, సారగండ్ల మనీ, స్వామి, రాజేష్, శశిధర్ తదితరులకు ధన్యవాదాలు తెలిపాడు.

# శభాష్ సూర్యాపేట ట్రాఫిక్ పోలీస్

❖ రోడ్డుపై పడి అపస్మారక స్థితిలోకి వెళ్లిన వ్యక్తిని అక్కున చేర్చుకుని కాపాడిన ట్రాఫిక్ పోలీసులు



**దశ సూర్యాపేట ప్రతినిధి :** ట్రాఫిక్ నియంత్రణలోనే కాకుండా ఆపదలో ఉన్న వారిని హక్కును చేర్చుకొని ఆదుకుంటామని సూర్యాపేట జిల్లా కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసులు నిరూపించారు. మంగళవారం సూర్యాపేట పట్టణంలోని ఖమ్మం చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వద్ద ఒక వృద్ధుడు అనారోగ్య కారణంతో సొమ్మసిల్లి పడిపోగా అక్కడే విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీస్ హెడ్ కానిస్టేబుల్ నగేష్ వర్మ, నాగయ్య, నాగరాజు లు ఆ వృద్ధుని వద్దకు వెళ్లి అతనిని లేపి పక్కకు కూర్చోబెట్టి మొఖాన్ని శుభ్రం చేసి మంచి నీటిని తాగించడం జరిగింది. ఇది చూసిన స్థానికులు శభాష్ పోలీస్ అన్నలు అంటూ వారిని ప్రశంసించారు పోలీసులు ప్రజలకు స్నేహపూర్వకంగా ఉండాలని అందరూ అంటుంటే వింటున్నాం ఈరోజు కళ్లారా చూస్తున్నామని స్థానికులు తెలిపారు.